

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమ పథకాలు సాధ్యం

- గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోని పట్టణాలు
- ఏఐసీసీ సెక్రెటరీ పెరుమాళూ విశ్వనాథన్

7 లో..


# ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 5-2-2026 పేజీలు : 9




# సమరానికి..

వరంగల్ : మునిసిపల్ ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులెవరో ఖరారయ్యారు. మంగళవారం నామినేష న్ల ఉపసంహరణ గడువు ముగిశాక, పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. అభ్యర్థులు ఇక పూర్తిస్థాయిలో ప్రచార క్షేత్రంలోకి దిగనున్నారు. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఓ వైపు సీట్ల సర్దుబాటు, మరోవైపు ఆశావహులకు బుజ్జగింపులతో మంగళవారం సాయంత్రం ఉపసంహరణ ల గడువు ముగిసే వరకు చర్చోపచర్చలు, టికెట్ దక్కని వారిని బుజ్జగించి దాదాపుగా ఒకటి, రెండు వార్డులు మినహా రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు పడ్డారు. ఆయా పార్టీలు గెలుపు గుర్రాలకు ప్రాధాన్యం ఇస్తూ ఇతర ఆశావహులను సర్దుబాటు చేసేందుకు నానా తంటాలు పడ్డారు.



## కాంగ్రెస్‌లోకి వలసల జోరు బీఆర్ఎస్‌కు బేజారు

- వర్ధన్నపేట కాంగ్రెస్ బలం మరింత పెరిగింది
- ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈగ దామోదర్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షుడు పులి సత్యనారాయణ, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు..

మిగతా 6లో...



మేడారంలో ఘనంగా వనదేవతల తిరుగువారం

## పండుగ

- అమ్మవార్లను దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు
- 5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుద్ధ్య పనులు
- పంచాయతీ రాజ్,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

మిగతా 6లో...

# అంబేద్కర్ ఆశయాలు బిజెపితోనే సాధ్యం.. డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈరోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 22 ఎస్సీ జనరల్ స్థానంలో మైసి శోభన్ ని గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నీళ్లు నిధులు నియామకాలనే అనే నినాదంతో తెచ్చుకున్న బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత ఈ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలదని అన్నారు.ఈ రెండు పార్టీలు కూడా ప్రజలను మభ్యపెడుతూ మోసపూరితమైన హామీలు ఇస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇచ్చిన హామీలు కూడా అన్ని నెరవేర్చి ఓటు అడగాలాన్నారు.గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బందు,డబుల్ బెడ్రూంలు మరియు ఇంటికో ఉద్యోగం అని మోసం చేసి పది సంవత్సరాలు దొరల పాలన చేశారు,ఆ తర్వాత ప్రజా ప్రభుత్వమని అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ ఇచ్చిన 420 హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అందుకే ఒక్కసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు



రేసు శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంకదువ్వ రంజిత్,బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి అచ్చ దయాకర్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లికొండా శ్రీను,నల్లబెల్లి మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి,మురికి మనోహర్, తిమ్మాపురం శివ జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాల సేవే లక్ష్యంగా పనిచేస్తున్నఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

## చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన ఓర్సు ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసి మాజీ ఉప సర్పంచ్ బాధ సారయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్ వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, సంకినేని ఎల్లాస్వామి, బోయిని



కొమురయ్య, బోయిని కుమార్, కోలా యాకయ్య, చిర్ర బిక్షపతి, బాధ సుధాకర్, బాధ రవి, బోయిని అనిల్, చెన్నంగి, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె

**వరంగల్ తూర్పు ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ఆద్వర్యంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ూ×ఖజ ఆద్వర్యంలో జఖవీ హాస్పిటల్ కార్మికులు సమ్మె మరియు రాష్ట్ర నాలుగవ మహాసభ అనుమతి కొసం మెమోరండం ఇవ్వడం జరిగింది వరంగల్ జిల్లా



కార్మికులకు పండుగ జాతీయ అరిజిత్ సెలవులు అమలు చేయాలని ్రాఖీ జూ× సక్రమంగా చెల్లించాలని కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని ఈనెల12 దేశ వ్యాప్తంగా జరుగు సమ్మె నో టీ న ు ఇ చ్చా ర ు వా న వ ు న్య ల న ు వె ం ట నే ప రి ష్క రి ం చా ల ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కాంట్రాక్టు కార్మికులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నిడిమాండ్చేశారు.ఈకార్యక్రమంలోకార్యదర్శులురాజు.నాగవెల్లిశ ంకర్.శోభ.సుగుణ.సంధ్య.రజిత.రవింధర్.లావణ్య.సుమతి.అఖి ల్.శ్రీను.లక్ష్మీ.యశోద.సుప్రజ సులొచన.మరియు తదితరులు పాల్గొన్నారు.

# 9 వ వార్డులో బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచారం

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 4ః** భూపాలపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా 9.వ వార్డులో బి.ఆర్.ఎస్ తరపున పోటీలో నిలిచిన అభ్యర్థి పిల్లి వేణు యాదవ్ ప్రచారంలో భాగంగా, బుధవారం రోజున బీ.సీ కాలనీ ,వెంగళరావు వెంచర్ లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పిల్లి



వేణు యాదవ్ మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారానే ప్రజలకు మేలు జరిగిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు నాయకులు తోకల విజయేందర్ రెడ్డి, బడితల శ్రీధర్, సంకటి మొగిలి, రాజిరెడ్డి, అమృత క్రాంతి కుమార్ తో పాటుగా అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# అవినీతి అరాచక కాంగ్రెస్ పాలనను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

**నర్సంపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)ః** నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తో సమావేశం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు,నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్,ఈ



సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తు పైన పోటీ చేస్తున్నా మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి అనుభవం అంకితభావం కలిగిన మా పార్టీ అభ్యర్థులు ప్రజాసేవ చేయడానికి నర్సంపేట మున్సిపాలిటీ ప్రజల ఆశీర్వాదం కోరుతున్నాము..గత రెండు సంవత్సరాలుగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభ్యర్థులు ఏలాంటి స్వభావంతో పనిచేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు,దయచేసి విజ్ఞతతో ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరుతున్నాను.నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కెసిఆర్ గారి ఆశీస్సులతో చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్రస్థాయిలో నర్సంపేట అభివృద్ధిని ప్రగతి పథంలో ముందు ఉంచాను.అవినీతి అరాచక కాంగ్రెస్ పాలనను ఈ ఎన్నికలతో అంతమొందించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,నియోజకవర్గ కోఆర్డినేటర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, పాల్గొన్నారు.ద

# జిల్లాలో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

### జిల్లా,మండల, గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేసిన అధికారులు

### సామాజిక న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్దే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి)ః :** అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్. నరసింహారావు అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు, అసమానతలు, వర్గాభేదాలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని, సామాజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాల పూర్తి వివరాలు ఫిబ్రవరి 15 వ తేదీలోగ హౌసింగ్ శాఖ కి అప్పగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల హ్యాండోవర్ సంబందించి బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్యాంపు కార్యాలయం నుండి వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో గూగుల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్ తదితర ఇంజనీరింగ్ అధికారులు గతంలో చేపట్టిన రెండు పడక గదుల నిర్మాణలకు సంబందించిన పూర్తి వివరాలతో టెక్నీకల్, ఫిజికల్ ఎంబి లతో సహా ఫిబ్రవరి 15 వ తేదీలోగ హౌసింగ్ శాఖ కి అప్పగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈ గూగుల్ మీటింగ్ లో పీడీ హౌసింగ్ మాతృ నాయక్, హౌసింగ్ డిఈ లు, ఆయా శాఖల ఈఈ లు, డిఈ పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**శాయంపేట ,ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :**
శాయంపేట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా చల్ల రాజి రెడ్డి, గౌరవ సలహాదారులుగా కాలేశ్వరం నరసయ్య, అధ్యక్షులుగా కొడిమాల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా చెన్నబోయిన బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అబ్దుల్లా, బాసాని బాలకృష్ణ, కార్యదర్శిగా తుడుం రాజు, సంయుక్త కార్యదర్శులుగా మోటంరవి, ఉప్పునర్సయ్య, ప్రచార కార్యదర్శిగా బంక ప్రవీణ్, కోశాధికారిగా జక్కుల కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బలిజ వేణు, జక్కుల శ్రీనివాస్, జక్కుల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చల్లారాజిరెడ్డి, అధ్యక్షులు కొడిమాల రాజేందర్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నీ శాయంపేట సర్పంచ్ ఉమా-రవిపాల్, మైలారం సర్పంచ్ నూనె దివ్య- తిరుపతి, పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు సత్కరించారు.

# 8వ వార్డులో కాంగ్రెస్ కు ఎదురు లేదు

### నల్లెల కుమార్‌కు మద్దతు



**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని విలీన సీతారాంపురం గ్రామం 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లెల కుమార్ (ఎల్ల స్వామి) ప్రచారం జోరుగా సాగుతోంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో బుధవారం కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఆయనకు తమ మద్దతును ప్రకటించారు.సాయంత్రం నిర్వహించిన ఎమ్మెల్యే కార్నర్ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే నల్లెల కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పాలనతోనే వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.వార్డు వ్యాప్తంగా కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొనడంతో నల్లెల కుమార్ విజయం ఖాయమన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయరాదు

### జిల్లా అదనపు కలెక్టర్ రవి,





**శాయంపేట ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:**
తహసిల్దార్ కార్యాలయం నుండి సర్టిఫికెట్ జారీ చేసే విషయంలో ఆలస్యం చేయరాదని జిల్లా అదనపు కలెక్టర్ రవి అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారులు, కళ్యాణ లక్ష్మీ,భూభారతి, సాదాబైనామా, షాదీ ముబారక్,తదితర రికార్డులను తనిఖీ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు.భూభారతి, సాదా బైనామా పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. వారితోపాటు ఆర్డీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి-బిఆర్ఎస్ కార్నర్ సమావేశంలో

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చల్లా ధర్మారెడ్డి పిలుపు





**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి)** :మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నేత కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కొత్త బొడ్రాయి సెంటర్‌లో జరిగిన సమావేశంలో చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే పరకాల అభివృద్ధి చెందిందని తెలిపారు. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు విస్తృతంగా అమలయ్యాయని, కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజలు తిరస్కరించాలని కోరారు. కేతిరెడ్డి వాసుదేవరెడ్డి కాంగ్రెస్ హామీల అమలుపై నిలదీయాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పలు వార్డుల బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు దుబాసి వెంకటస్వామి, బొచ్చు శ్యామల బాబురావు, పంచగిరి సృజన సుమంత్,గంట కళావతి వెంకటేశ్వర్లు, దగ్గు సునీత, పడిదెల దీప్తి రాకేష్,కందుకూరి వేణుగోపాలమూర్తి , సిలువేరు సునీత సురేందర్ ,గొడుగు రజిత నాగరాజు, తుమ్మల రాణి రవి, బండి సారంగపాణి, శనిగరం రజిని నవీన్,రేగూరి కరుణ విజయపాల్ రెడ్డి, ఏకు బాబు (బొబ్బిలి)నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీలో భారీ చేరిక




**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి):**
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై పరకాల పట్టణంలోని 9వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్‌రెడ్డి వారిని పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో బీజేపీ అభ్యర్థి బెజ్జంకి పూర్ణచారి గెలుపే లక్ష్యంగా పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్న తీరుపై విశ్వాసంతో బీజేపీలో చేరినట్లు పేర్కొన్నారు. బీజేపీలో చేరిన వారిలో దాసరి రవి, బచ్చాలి శ్రీనివాసరావు, క్యాతం రమేష్, ఈగ సారంగపాణి, శంకర్, సురేష్, ఆదిత్య, క్రాంతి, అభినయ్, అరుణ్, శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ చేరికలతో 9వ వార్డులో బీజేపీ బలం మరింత పెరిగిందని పార్టీ నాయకులు తెలిపారు.

# స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ దరఖాస్తులు గడువు తేదీని ఫిబ్రవరి 22 వరకు పొడిగింపు

**డాక్టర్ కె జగన్ మోహన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్**

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తుల గడువు తేదీని ఫిబ్రవరి 22 వరకు పొడిగింపు చేశారని డాక్టర్ కె జగన్ మోహన్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ , స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు ఐదు నెలల పాటు ఎస్సీ స్టడీ సర్కిల్ హనుమకొండ నందు వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తులు చేసుకొనుటకు ఈ నెల 22 తేదీ వరకు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని,ఆన్లైన్లో హ్ట్ట్ప్స్://ఒర్బ్స్.ఎస్ట్స్ఎల్ఎంగ్.ఎస్.ఇన్ దరఖాస్తులు చేసుకోవాలని, మార్చి 1 న ఎంట్రన్స్ టెస్టు నిర్వహించుది అన్నారు ఈ సదా అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కొత్తూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పానెల్ ఇన్స్పెక్షన్ టీం

**ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్**





**రాయపర్తి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** జిల్లా ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం ప్రాథమిక పాఠశాల కొత్తూరు ను బుధవారం సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల రికార్డులు, పాఠశాల వాతావరణం, తరగతి గదులు, తరగతి లోబోధనా పరిశీలన మరియు మధ్యాహ్న భోజనం లను సునిశితంగా పరిశీలించడం జరిగింది. ఇన్స్పెక్షన్ నోడల్ ఆఫీసర్. రాజు , శ్రీధర్ గౌడ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పి.సింగరాచారి,జయప్రకాష్, జ్యోతి,స్వాతి,సురేఖ,సమర్పణ, సి ఆర్ పి రాజు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ, మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ లో చేరిక



**నర్సంపేట ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్తోజిపేట కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిడి సాంబా రెడ్డి,కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ రాయిచెట్టి బుచ్చయ్య,కాంగ్రెస్ యూత్ నాయకులు పోశాల రాకేష్ పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, రాయిడి రవీందర్ రెడ్డి నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్. నల్ల మనోహర్ రెడి, 2.వార్డ్ ఎన్నికల ఇంచార్జ్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్ 2.వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ గోలి అనిత శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రాంప్రసాద్. నర్సంపేట మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ యం డి. చాంద్ పాషా,2.వార్డు అధ్యక్షులు పోశాల లక్ష్మీనారాయణ, గంగిడి సుదర్శన్ రెడ్డి, జిల్లపల్లి దినేష్,యండి. అబ్దుల్లా పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 నా జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**-కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు**



కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు అఖిలపక్ష కార్మిక సంఘాలైన బిఆర్టియు, ఏఐటీయూసీ, ఏఐఎఫ్టియు మాస్ లైన్ ఐ ఎఫ్ టి యు సంఘం ల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కమిటీ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగరకొండ మాధవ శంకర్ గార్లకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ ఏ ఐ టి యు సి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పోరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని సాకుతో కేంద్ర ప్రభుత్వంతో నిలకతుఅయి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి, రాములు,జనార్ధన్, ప్రసాద్ మల్లయ్య,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- ఎంపీడీఓ నిశాంత్**




**మహాముత్తారం,ఫిబ్రవరి 4. ప్రజాజ్యోతి:** సిఎం కప్ మండల స్థాయి పోటీలు బుధవారం జెడ్పీ హై స్కూల్ ముత్తారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముత్తారం గ్రామ సర్పంచ్ కొండ గొర్ల బాపు హాజరైనారు. క్లస్టర్ లెవెల్ లో గెలిచిన క్రీడా కారులు మండల లెవెల్ లో పోటీ పడ్డారు. ముఖ్యంగా వాలీబాల్, ఖో ఖో, కబడ్డి ఆటలు ఆడారు.గెలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు .మండల స్థాయిలో గెలిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో ఆడేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ ,ఎంపీడీవో నిశాంత్ ఎంఈఓ రవీందర్ రెడ్డి ఎస్సై మహేష్ గారు, ముత్తారం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి మండలం పరిధిలోని అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ ,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**కొడకండ్ల ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కోలా చంద్రమోహన్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ అసమానతలకు వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యం అని తాహాసిల్దార్ కోలా చంద్రమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిటీ పద్మజ, సేనియర్ అసిస్టెంట్ సుమన్, జిపిఓలు వెంకటేష్ గౌడ్, రమేష్ నాయక్, రవి యాదవ్, రికార్డు అసిస్టెంట్లు అరుణ, రఘు, కుమార్ , ప్రజలు పాల్గొన్నారు.



# రాయపర్తి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**సర్పంచ్ గారె సహెంద్ర భిక్షపతి**

**రాయపర్తి ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రంలోని 10 మరియు 11 వ వార్డు లలో విద్యుత్ సరఫరా చేస్తున్నా ట్రాన్స్ఫార్మర్ లు మరియు కరెంట్ వైర్ లకు అడ్డుగా ఉన్నచెట్టు కొమ్మలు ఉండడం తో నిత్యం కరెంట్ కు అంతరాయం జరుగుతుండగా ఆ వార్డు ప్రజలు కోరిక మేరకు సమస్యను సర్పంచ్ కి తెలుపగా వెంటనే సర్పంచ్ గారె సహెంద్ర భిక్షపతి స్పందించి చెట్టు కొమ్మలను తొలగింపచేయడం జరిగింది .సమస్య పరిష్కారం కావడం తో ప్రజలు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంల9వ వార్డు మెంబర్ గారె కల్యాణి విష్ణు10వ వార్డు మెంబర్ మహ్మద్ ఫెరోజ్ కరెంట్ లైన్ మెన్ వెంకన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతో క్యాన్సర్ ను అరికట్టవచ్చు

**- యూత్ ఫర్ సొసైటీ వ్యవస్థాపకులు కోడిమాల శ్రీనివాసరావు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కోడిమాల శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో మనం తినే ఆహారము వాతావరణ మార్పులతో వివిధ రకాల క్యాన్సర్లు వస్తున్నాయని దీనిని ముందుగా గుర్తించి మంచి ఆహార అలవాట్లు ,వ్యాయామం మరియు క్యాన్సర్ పై అవగాహన తో అరికట్టవచ్చు అని అన్నారు. ఇప్పుడు ఎన్నో రకాల టెస్టింగ్స్ మరియు ట్రీట్మెంట్ అందుబాటులో ఉన్నాయని కావున ఎవరు భయపడకుండా ధైర్యంగా, కుటుంబ సభ్యులు మిత్రులు ప్రతి ఒక్కరూ సహకారాలు అందిస్తే తప్పకుండా క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు, దీనికి ఎంతోమంది సినిమా యాక్టర్లు, సెలబ్రిటీసు ఉదాహరణలుగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు స్వప్న గారు, ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటరీ దేవి శ్రీ ప్రసాద్, రోహిత్, రాజేష్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన కాకతీయ కట్టడాలను పరిరక్షించాలి

**- దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమాఖ్య సెక్రటరీ జనరల్ మొగిలిచర్ల సుదర్శన్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమాఖ్య సభ్యులు సమాఖ్య సెక్రటరీ జనరల్ మొగిలిచెర్ల సుదర్శన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలువేరు ప్రవీణ్ కుమార్, టెక్నికల్ అడ్వైసర్ , రిటైర్డ్ నీటిపారుదల ఇంజినీర్ దిడ్డి లక్ష్మీనారాయణ, లీగల్ అడ్వైసర్, హైకోర్టు న్యాయవాది యం. యశ్వంత్ కుమార్, జిల్లా అధ్యక్షులు అల్లాడి వీరభద్రయ్య, తెలంగాణ ఉద్యోగ సంఘం చీఫ్ అడ్వైసర్ పోగుల కుమార్ లు కేంద్ర పురావస్తు శాఖ సీనియర్ కన్సర్వేటివ్ అసిస్టెంట్ అజిత్ కుమార్ కు పురాతన చారిత్రక కాకతీయ కట్టడాల సంరక్షణపై బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది. రెండురోజుల క్రితం పార్లమెంట్ లో కేంద్రమంత్రి ప్రకటించిన విధంగా ఫోర్ట్ వరంగల్ తో పాటు దేశం లోని అనేక ప్రాచీన కట్టడాల సంరక్షణ ఏ.ఎం. ఏ.ఎస్.ఆర్ చట్టం 1958, పురాతన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాలు, సవరణ మరియు ధ్రువీకరణ చట్టం 2010 రక్షణలో ఉన్నాయని, తెలంగాణ లోని కాకతీయుల పురాతన దేవాలయాలు, కోటలకు గత మూడు సంవత్సరాలలో 43 కోట్ల 45 లక్షలు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ చట్టప్రకారం ఈ కట్టడాలన్నిటికి 100 మీటర్లనుండి నుండు 300 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు నిర్మాణాలు చేస్తే అందుకు జైలు శిక్ష మరియు భారీ జరిమాన ఉంటుంది. ఎలాంటి అనుమతులు యస్. ఓ. సీ. లు కూడా ఉండవు. కానీ యస్.ఆర్. కె.కన్స్ట్రక్షన్ లిమిటెడ్ కంపెనీ వారు కట్టపై చేస్తున్న త్రవ్వకాలు, కాంక్రీట్ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేస్తుందని వాటిపై చర్యలు తీసుకోవాలని సమాఖ్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. గత మూడు సంవత్సరాలుగా శివనగర్,పెరుక వాడ, అండర్ బ్రిడ్జి ప్రాంతాలు వర్షాకాలంలో తీవ్ర ముంపుకు గురైతున్నాయని 2020 లో కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ముంపుకు కారణాలుగా ఖమ్మం రోడ్ అగర్తల కుంట నుండి శివనగర్ మీదుగా అండర్ బ్రిడ్జి వరకు దాదాపు 90 ఫీట్ల వెడల్పుతో ఉన్నట్టి వరద కాలువ పూర్తిగా ఆక్రమణ లకు గురైన 123 పెద్ద పెద్ద అక్రమ నిర్మాణాలతో ఆక్రమించబడిందని వాటిని తొలగిస్తామని, వరద ముంపుకు ఆక్రమణలే కారణమే అని తేల్చారు. ఈ విషయం అన్ని ప్రముఖ పత్రికల్లో వచ్చిన అంశమే. అప్పుడే కార్పొరేషన్ పాలక మండలి అండర్ డ్రైనేజ్ అని కోట్ల రూపాయల ప్రజా ధనంతో ప్రాజెక్ట్ రూపకల్పన చేసి చివరికి చారిత్రక పురాతన ఖిలా వరంగల్ కోట కట్టను ధ్వంసం చేస్తూ నిర్మిస్తున్న కాలువ, అది అశాస్త్రీయం, అసంబద్ధం కోట్ల రూపాయల ముడుపుల ఆశతో ఉద్యోగులు కొందరు, పాలకమండలి బాధ్యులు చేసిన విధ్వంసం. అయినా ముంపు తప్పలేదు, సహజ సిద్ధమైన,శాస్త్రీయమైన కాలువ,కుంటలు,చెరువులు ఆక్రమించి ప్రజలను తప్పుదోవ పట్టించే నిర్మాణలివి అని సాంకేతిక, నీటి పారుదల అంశాల నిపుణులు మరియు స్థానిక పెద్ద మనుషుల ఘంటాపద అభిప్రాయం గా ఉందని సమాఖ్య గత ఆరు మాసాలుగా చేసిన అభిప్రాయ సేకరణ తెల్పిందని అన్నారు. రిటైర్డ్ నీటిపారుదల నైపుణ్య ఇంజినీర్ లక్ష్మీనారాయణ. ఈ అంశాన్ని నగర కమీషనర్, సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ , హైదరాబాద్ గారికి, డైరెక్టర్ జెనరల్ , ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ గారికి కి ఫిర్యాదులు పంపినామని, తదుపరి ప్రజా ప్రయోజనాల వాజ్యంతో కోర్టును ఆశ్రయిస్తామని, కాబట్టి వెంటనే శివనగర్ పాత కాలువను , కుంటలను పునరుద్ధరించాలని, రాజకీయ ఒత్తిళ్లకు ప్రత్యామ్నంగా హైదరాబాద్ తరహాలో "హైడ్రా" ఏర్పాటు చెయ్యాలని, కార్పొరేషన్ కమీషనర్ కీ, ఖిలా వరంగల్ మట్టి కోట విధ్వంసాని ఆపి కట్టను పునరుద్ధరించి కోట అస్తిత్వాన్ని కాపాడాలని ఈ మొగిలిచర్ల సుదర్శన్ కోరారు.

# మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన

**'సీఎం కప్' క్రీడా పోటీలు**

**క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్**





**గణపురం ప్రజాజ్యోతి జనవరి 04:** గణపురం మండల కేంద్రంలో బుధవారం 'సీఎం కప్' మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పోటీ స్ఫూర్తిని అలవరుచుకోవాలని ఆయన సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ కోసరి సరిత పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల్లో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యాస స్కూల్ కి రాష్ట్ర స్థాయిలో అవార్డు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 04(ప్రజాజ్యోతి):** సుచరిండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ పేరిట మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి తెలంగాణలోని వరంగల్ జిల్లా శంభునిపేట గణేష్ నగర్ కు చెందిన అభ్యాస స్కూల్ బెస్ట్ స్కూల్ అవార్డ్ కి ఎంపికైంది. అలాగే ఉత్తమ స్కూల్ ప్రిన్సిపాల్ గా మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ కు అవార్డతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదే విధంగా వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్ లో రాష్ట్ర స్థాయిలో అభ్యాస స్కూల్ స్టూడెంట్ హిబా ఇరామ్ (7వ తరగతి) తృతీయ స్థానం సాధించారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా లెవెల్ లో అఫ్నాన్ పీర్ దౌషి (5వ తరగతి) ద్వితీయ స్థానం సాధించారు. ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ని, ఒలింపియాడ్ ఎగ్జామ్ లో అవార్డ్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మీర్జా నసీరుల్ల బెగ్ అభినందించారు. ఈ సందర్భంగా మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ మాట్లాడుతూ ఈ అవార్డ్స్ అభ్యాస స్కూల్ ఫ్యామిలీ టీం వర్క్ ద్వారా చేసిన కృషికి నిదర్శనం అని తెలుపుతూ ఉపాధ్యాయులందరి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శిరీష, రెహమత్ మేడం, కోల రాము, ప్రియాంక, రజినీ, భారతి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభం 13000 మొక్కలు నాటాలని అంచనా

**గ్రామ సర్పంచ్: దూలం మమత సతీష్ గౌడ్**

**కొడకండ్ల, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో నర్సరీ పనులను స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఎంపిడిఓ తో కలిసి ప్రారంభించారు. ఈ సీజన్ లో గ్రామంలో 13000 వేల మొక్కలను నాటాలని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగ పడే పండ్లు, పూల మొక్కలను ఎక్కువ నాటించే చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెన్స్ కు సూచించారు. గ్రామాన్ని అందంగా మొక్కలతో అభివృద్ధి చేయాలన్నారు. మొక్కలు వాతావరణ పరిస్థితులను ఆహ్లాదంగా మార్చుకోవడానికి దోహద పడతాయని తెలిపారు.



ఈ నెల 15న జరిగే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శివాలయం సందర్శించి పూజారి పిండిప్రోలు నాగ దక్షణ మూర్తి తో వేడుకలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని గ్రామపంచాయతీ నుండి దేవాలయం కు అన్ని రకాల సేవలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శివాలయం ముందు రేకుల షేడ్ నిర్మాణం కు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షన్నా, వార్డు సభ్యులు అందే అరుణ్ కుమార్, కోట రాజు, మార్గం వంశీకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు – బీఆర్ఎస్‌కు బేజారు

**వర్ధన్నపేట కాంగ్రెస్ బలం మరింత పెరిగింది - ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈగ దామోదర్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ 11వ వార్డు అధ్యక్షుడు పులి సత్యనారాయణ, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు చిదురాల రమేష్, ఎం.డి. సోహెల్, పొడిశెట్టి రవిచందర్ తదితరులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూబీఆర్ఎస్ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయం, అభివృద్ధి లోపాలు, అబద్ధాల రాజకీయాలకు విసిగిపోయి నేడు నాయకులే కాంగ్రెస్ వైపు వస్తున్నారు. ఇది కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, అందుకే ఇతర పార్టీల నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే నిజమైన ఉద్దేశం ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వేదిక. బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. అందుకే రోజురోజుకూ కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి అని అన్నారు. 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఈగ దామోదర్ మాట్లాడుతూ, పార్టీలో చేరిన నాయకులందరికీ స్వాగతం పలుకుతూ, వార్డు అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోందని స్పష్టమైన సంకేతం ఇచ్చారు.




## మేడారంలో ఘనంగా వనదేవతల తిరుగువారం పండుగ

**- అమ్మవార్లను దర్శించుకున్న 5 లక్షల మంది భక్తులు - 5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుద్ధ్య పనులు**

**- పంచాయతీ రాజ్,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తిరుగు వారం పండగ సందర్భంగా పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి అమ్మ వార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఎస్పీలతో కలిసి జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్వచ్ఛమైన మేడారం గ్రామాన్ని గ్రామస్తులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బుధవారం మేడారం జాతర తిరువారం పండుగ ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని సుమారు 5 లక్షల మంది భక్తులు సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారని తెలిపారు. ప్రధాన జాతర ముగిసిన అనంతరం కూడా భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో వారందరికీ ఎటు వంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, శానిటేషన్, రవాణా సౌకర్యం ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. 2026 మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని ఇంకా వారం రోజులపాటు భక్తుల రద్దీ కొనసాగుతుందని అన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,డీఎస్పీ రవీందర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి స్మగ్లర్లను పట్టుకున్న పోలీసులు

**ఖానాపూర్/ఫిబ్రవరి: 4(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండల పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద సుమారు 30 కిలోల గంజాయి తరలిస్తున్న స్మగ్లర్లను పోలీసులు పట్టుకున్నారు. భద్రాచలం నుంచి వరంగల్ తరలిస్తుండగా డ్రగ్స్ కంట్రల్ పోలీసులకు గంజాయి స్మగ్లర్లు చిక్కారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులో తీసుకున్నారు.

## ఇంకుడు గుంతలు పరిశీలించిన ఎంపీడీవో



**ఖానాపూర్/ఫిబ్రవరి: 4(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం మనుబోతుల గడ్డలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలను బుధవారం ఎంపీడీవో వనపర్తి అద్వైత పరిశీలించారు. ఈజీఎస్ ఈసి అరుణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజులతో ఇంకుడు గుంత తయారీ పై పలు సూచనలు తెలియజేశారు. ఈజీఎస్ పనులలో కూలీల వేతనాన్ని, నిబంధనలు మేరకు పారదర్శకంగా త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## 13,14,15, వార్డులలోఎన్నికల ప్రచారం నిర్వహించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి

**నర్సంపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :**నర్సంపేట మున్సిపాలిటీపరిధిలో గల మహేశ్వరం గ్రామ 13వార్డ్ 14వ వార్డ్15వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకైఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి పనులు నర్సంపేట నియోజకవర్గం లో శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి నియోజకవర్గాన్ని 80కోట్ల రూపాయలతో చేస్తున్నాఅభివృద్ధి గురించి ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను భారీ మెజారిటీ తో గెలిపించాలి అని ప్రజలను కోరిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి వారి వెంట నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ రమణ రెడ్డి నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మేరాబోయిన రమేష్ గుజ్జుల మాధవరెడ్డి, మాధవరెడ్డి చల్లా రగోత్తం రెడ్డి మహ్మద్ పాషా తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మారథం పడుతున్న తండావాసులు

**వర్దన్నపేట, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట ఐదవ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సపావట్ మంగిని వెంకన్న ఐదవ వార్డులలోని తండాలు నీలగిరి స్వామి తండా, గుబ్బేడి తండా, రుక్కి తండా, సపవట్ తండ లలో పర్యటించగా తండావాసులు బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల మిమ్మల్ని గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని మంగిని వెంకన్న తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తండాలు అభివృద్ధి కాలేదని ఇప్పటికైనా మీరు గెలిచి తండాలను అభివృద్ధి చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాండాలలోని ప్రజలు పాల్గొన్నారు.



## నేడు మేడారం హుండీల లెక్కింపు



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతర హుండీలను గురువారం లెక్కించనున్నారు. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఈ ప్రక్రియ మొదలుకానుంది. జాతర సమయంలో గద్దెల ప్రాంగణంలో 827 హుండీలను ఏర్పాటు చేశారు. వాటిని ఇప్పటికే ఆర్టీసీ కార్గోలో హనుమకొండకు తరలించారు. నగదు, బంగారు, వెండి, విదేశీ కరెన్సీలను లెక్కించి, అక్కడే బ్యాంకులో డిపాజిట్ చేయనున్నారు. ఈ ఆదాయం నుంచి పూజారులకు ప్రభుత్వం వాటా ఇస్తుంది.

## సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. భద్రత, ట్రాఫిక్, మౌలిక సదుపాయాలపై సమీక్షఅనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మేలైన విత్తనాలతో మిరప సాగు చేస్తే అధిక దిగుబడులు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** మేలైన విత్తనాలతో మిరప సాగు చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలష్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రైతు కొరుపెల్లి సుగ్రీవ రావు కలష్ సీడ్స్ కంపెనీ బిఎస్ఎస్-919 టమోటో వరంగల్ చాపట మిర్చి రకము విత్తనాలు సాగు చేసిన మిరప తోటలో రైతు పంట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని అంతేకాక ఈ రకం విత్తనాలు అన్ని రకాల తెగుళ్లను వాతావరణ పరిస్థితులను తట్టుకోగలుగుతాయని దీనితో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని వివరించారు. అంతేకాకుండా మార్కెట్లో ఈ రకం మిర్చికి అధిక ధర పలుకుతుందని మేలైన విత్తనాలను ఎంచుకొని రైతులు సాగు చేస్తే అధిక దిగుబడులతో లాభాల బాట పట్టవచ్చని తెలిపారు. అనంతరం రైతుల సమక్షంలో అధిక దిగుబడి సాధించిన రైతు సుగ్రీవరావును కంపెనీ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విత్తన డ్రిస్టిబూటర్ రాజమౌళి, శంకర్, విత్తన డీలర్లతోపాటు సుమారు 250మంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రాథమిక దశ నుండి చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలి

**సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**కొడకండ్ల, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు ప్రాథమిక దశ నుండి చదువుతో పాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యం ప్రదర్శించి భవిష్యత్ లో మంచి క్రీడాకారులుగా ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తేవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొడకండ్లలో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండి విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో మంచి నైపుణ్యం ప్రదర్శించి భవిష్యత్ లో మంచి క్రీడాకారులుగా ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోర్నం ప్రభాకర్. గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్స్ అనిల్, వంశీకృష్ణ ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పసునూరి ఉమేష్ తన పుట్టినరోజు సందర్భంగా బహుమతులను స్వంత ఖర్చులతో అందించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమ పథకాలు సాధ్యం

**- గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధికి నోచుకోని పట్టణాలు**

**- ఏఐసీసీ సెక్రెటరీ పెరుమాళూ విశ్వనాథన్**



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధి దిశగా పయనిస్తున్న కాంగ్రెస్ పార్టీని మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ సెక్రెటరీ పెరుమాళ్ విశ్వనాథన్ అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెరుమాళ్ విశ్వనాథన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలకాలం అధికారంలో ఉండి వర్ధన్నపేట పట్టణం ను అభివృద్ధి చేయని పాలకులు, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. వర్ధన్నపేట లో ఏ ఒక్క సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టకుండా ప్రజలను పట్టిపీడించిన బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అధికారం కోల్పోయినప్పటి నుండి నాయకులందరూ మతిభ్రమించినట్లు మాట్లాడుతూ ప్రజలను తప్పు ద్రోవ పట్టించేట్టు మాట్లాడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల అందే విధంగా కృషి చేస్తుంది. ఇప్పటికే వర్ధన్నపేటలో అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనతఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు దక్కుతుందని అన్నారు. వర్ధన్నపేట లోని 12కు 12 కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకొని రేవంత్ రెడ్డికి కానుకగా ఇచ్చి మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రజాపాలనకు పట్టం కట్టాలని ప్రజలను కోరారు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకాలంలో మేం చేసిన అభివృద్ధిని వర్ధన్నపేట పట్టణంలోనే చూపిస్తామని బహిరంగ సవాల్ విసిరారు. ఊకదంపుడు మాటలు మాట్లాడకుండా ఉండాలి, కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అయూబ్, టెస్కాబ్ మాజీ చైర్మన్ మర్నేని రవీందర్రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మరియు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్, కౌన్సిలర్ అభ్యర్థుల తోపాటునాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 14వ వార్డులో దీప్తి రాకేష్ రావును గెలిపించండి



**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ అభివృద్ధి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీతోనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మున్సిపాలిటీ 14వ వార్డులో బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతురాలు కొక్కిరాల దీప్తి రాకేష్ రావుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.బుధవారం పరకాల పట్టణంలోని బొడ్రాయి ప్రాంతంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వాసుదేవరెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... ఉన్నత స్థాయిలో ఉండి కూడా పరకాల అభివృద్ధి కోసం పరకాలకు వచ్చిన దీప్తి రాకేష్ రావు ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా చేసుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇప్పటికే పరకాల ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఆమె సేవాభావాన్ని గుర్తించి 14వ వార్డు ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని వారు కోరారు. పరకాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే బిఆర్ఎస్ పార్టీ నాయకత్వమే సరైనదని, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

# ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ లో ఆర్టీసీ బస్సుల ఢీకొన్న ఘటన ప్రయాణికుల్లో ఆందోళన



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ డిపో, సిరిసిల్ల డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు ఎల్కతుర్తి చౌరస్తా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంతంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతుండడంతో స్థానికులు ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు డ్రైవర్లకు సరైన అవగాహన మార్గానిర్దేశం కల్పించకపోవడమే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణమని ఎల్కతుర్తి మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సదుద్దేశంతో ఎల్కతుర్తి సర్కిల్ ను స్వయంగా సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు కొనసాగుతున్నాయని విమర్శిస్తున్నారు. సంబంధిత డిపో మేనేజర్లకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ బస్టాండ్ లో నిలపాల్సిన బస్సులను రోడ్డుపైనే నిలిపి ప్రయాణికులను ఎక్కించడం, దించడం రాంగ్ రూటులో డ్రైవింగ్ చేయడం వంటి అవకతవకలు కొనసాగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను డిపో మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సరైన మార్గాన్ని మార్గ నిర్దేశకాలు, కఠిన చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించి ఆర్టీసీ సమస్త ప్రతిష్టను కాపాడడంతో పాటు ప్రజల ప్రాణాలను రక్షించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనా తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక నిఘ



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో వెహికల్ తనిఖీల్లో భాగంగా ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఏఎస్ఐ ఉబేదుల్లా స్టేషన్ కానిస్టేబుల్ తో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉపయోగించి ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక దృష్టి సారించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య సూచనలు ఏఎస్ఐ ఉబేదుల్లా వివరించారు. హెల్మెంట్ తప్పనిసరిగా ధరించడం వేగ నియంత్రణ పాటించడం ట్రాఫిక్ నిబంధనలు గౌరవించడం సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని పోలీస్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లగించిన వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ పలువురికి చాలాన్లు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉబేదుల్ల మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. పోలీస్ శాఖ చేపడుతున్న ఈ చర్యలతో ఎల్కతుర్తి మండల కేంద్రంలో రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చిలింగం, సారంగపాణి, శ్రీనివాస్, వికిల్, తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి):**పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మూడో వార్డు అభ్యర్థి పోరండ్ల మౌనిక వేణు, నాలుగో వార్డు అభ్యర్థి ఏకు దివ్య విద్యాసాగర్, 16వ వార్డు అభ్యర్థి బండి శ్రీధర్ గెలుపునకై టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్ల పరకాల పట్టణం అభివృద్ధికి దూరమైందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రత్యేక డీపీఆర్ వ్యవస్థతో మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టి పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్ అందని ద్రాక్ష

## ఏఐఎస్ఫ్ఎస్ ధ్వజం



**చెన్నారావుపేట జనవరి 4 (ప్రజా జ్యోతి):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, ఇది పేద విద్యార్థులకు అందని ద్రాక్ష లా మారిందని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ విమర్శించారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ....బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 1,39,289 కోట్లు 2.6 శాతం మాత్రమే కేటాయించడం శోచనీయమని, జీడీపీలో 6 శాతం ఖర్చు చేయాలన్న లక్ష్యానికి ఇది ఎంతో దూరంలో ఉందని అన్నారు.గ్రామీణ, పేద విద్యార్థులకు విద్యను దూరం చేసి, రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరంచేసేందుకే ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆరోపించారు.ప్రభుత్వ యూనివర్సిటీలు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని పరిష్కరించే దిశగా బీజేపీ ప్రభుత్వం అడుగులు వేయడం లేదని మండిపడ్డారు.నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తామని చెబుతున్న కేంద్రం, దానికి తగిన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమన్నారు.వెంటనే విద్యారంగానికి నిధులు పెంచాలని, లేనిపక్షంలో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జన్ను రమేష్ హెచ్చరించారు.

# అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయ దినోత్సవం




**వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులతో సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2025 న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరు పేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సామాజిక న్యాయం అనేది వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచే అలవాటుగా మారాలనే ఉద్దేశంతో ఈ రోజున పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి భంగం కలగకుండా ఉండేందుకే కమిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చట్టాలు న్యాయం జరిపించేందుకు ఉన్నప్పటికీ, పిల్లలు చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే విలువలు అలవర్చు కోవాల్సిన అవసరం ఉందని, పెద్దల పట్ల సామాజిక భద్రత కలిగి ఉండేలా విద్యాసంస్థల నుంచే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రుల ను నిర్లక్ష్యం చేసే కేసులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, ఇవి కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో మార్పు వచ్చినప్పుడే తగ్గుతాయని అన్నారు. అందుకే సామాజిక న్యాయం తో పాటు సామాజిక భద్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటు లో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమ డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనపు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న తండావాసులు

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట ఐదవ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సపావట్ మంగిని వెంకన్న ఐదవ వార్డులోని తండాలు నీలగిరి స్వామి తండా, గుబ్బేడి తండా, రుక్కి తండా, సపవట్ తండ లలో పర్యటించగా తండావాసులు బిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల మిమ్మల్ని గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని మంగిని వెంకన్న తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తండాలు అభివృద్ధి కాలేదని ఇప్పటికైనా మీరు గెలిచి తండాలను అభివృద్ధి చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తాండాలలోని ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**సర్పంచ్ జినుకల కనకమల్లు.**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** గ్రామాల సమగ్ర అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమనిఎల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామానికి పశువైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, మండల పశువైద్యాధికారి జాటోతు మాంజిలాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ కె రషీద్, గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాషబోయిన రమేష్, వార్డు సభ్యులు ఎదురబోయిన భద్రయ్య, మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, గోపాలమిత్ర సభ్యులు అబ్బపురి రమేష్, మల్టీపర్పస్ సిబ్బంది మంచోజు వెంకన్న, నగరబోయిన బిక్షపతి, మంద సదానందం, గ్రామ రైతులు మరియు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓడేడు మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి జయంతి

**సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి**

**ముత్తారం, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** ఓడేడు గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కిషన్ రెడ్డి సోదరుడు పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ప్రజలు ఈ సందర్భంగా పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ మా అన్న మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సేవలు మర్చిపోలేనియని, అన్నారు వారి స్ఫూర్తి తో గ్రామ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకి వెళ్తామని వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులకి పండ్లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పోతిపెద్ది రాజేష్ రెడ్డి, పొన్నం మధుకర్ రెడ్డి ముత్తారం మండల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచ్ నీలం రామస్వామి, మరియు ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక గౌడ్, ఓరుగంటి శ్రీపతి, వార్డు సభ్యులు పూదరి స్వప్న మహేందర్ నరెడ్ల రమేష్ దాసరి దామోదర్ మహమ్మద్ కాజా కొలిపాక లక్ష్మి చంద్రయ్య, రత్న రాజేశ్వరి ఎల్లయ్య, రత్న రవీందర్, షేర్ స్వామి, మస్కే సదానందం అయితే రాజు, బీరవెల్లి మురళీధర్, తీగల రాజేశ్వరరావు, ఎర్రవల్లి పాపారావు దాసరి రవీందర్, కారోబార్ అక్కపాక ప్రభాకర్, రత్న సురేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

# మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి

**ముత్తారం ఫిబ్రవరి, 04 (ప్రజా జ్యోతి):** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాగ చందుపట్ల రామ్ రెడ్డి ఆత్మకి శాంతి కలగాలని బుధవారం రోజు మండలంలోనీ ఓడేడు గ్రామంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు రామ్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు మండల బి.ఆర్.ఎస్ నాయకులు, పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఎస్. చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పాల్గొని నివాళులు అర్పించి సంతాపం తెలిపి వారు మాట్లాడారు. మండల నాయకులు అభిమానులు చంద్రపట్ల రామ్ రెడ్డి చేసిన సేవలు, మండల ప్రజలు, గ్రామ ప్రజలు మర్చిపోలేరన్నారు.